Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 30-7-76

షాపులు - ఇళ్లు

నెల్లూరు టౌన్ సెంటరు

జిల్లా కోర్టు ఎదుట, కొత్తగా నిర్మించబడిన 5 షాపురూములు (20 అం) మరియు వెనక ఇల్లు (20 అం) అమ్మబడును.

ఆళ్ళ రామచంద్రారెడ్డి

అదే అడ్రసు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 31

మన్నికకు - గట్టితనమునకు

గుడ్ యియర్

రబ్బరు బెల్టులు

వాడండి.

—డీలరు—

సాధు నారాయణరావు

అండ్ కంపెని

నెల్లూరు. ఫోన్ : 929

# వనమహోత్సవం ప్రజా ఉద్యమంగా రూపొందుతూంది!

వనపాలకుల నిర్లక్ష్యం అనాదికి ఒక వడి అవుతుంది; ఆచరణలో అనుసరిస్తుంటారు అంటున్నే అంతకు పూర్వం ఎట్లా వున్నా, వనవులకు పిచ్చిన వ్యక్తుల తమ నిత్యనైమిత్తిక ధర్మాలతోసహా అధికారనిర్వహణనూ ప్రజలు వేయికళ్ళతో కనిపెడుతుంటారని గుర్తుంచుకోవాలి.

ఈనాడు ప్రభుత్వ యంత్రాంగం, దానిని నడిపే ప్రజాప్రతినిధులపైన సమతక్కిం తీర్చిదిద్దే బాధ్యతవుంది అందులోనూ ముఖ్యంగా నిర్మాణాత్మక కార్యక్రమాల అమలులో యీ బాధ్యత మరీ హెచ్చు.

గతకాలలో మహాత్ముని ప్రబోధనలు ప్రజలకు కర్తవ్యబోధచేసేవి; జనం కదిలి వచ్చేవారుకూడా. క్షణక్షణం మారుతున్న నేటి ప్రపంచంలో వ్యక్తులలో మహనీయత హెచ్చుకాలం సామాన్యజనాన్ని ప్రభావితం చేయలేక పోతున్నది. ప్రభుత్వశక్తి ఆ లోపాన్ని సరిదిద్దుతూంది

రాష్ట్రమంతానేకాదు దేశమంతా నేడు వనమహోత్సవాలపట్ల వెల్లివిరిసిన ఉత్సాహానికి కారణం అక్కడేవుంది. ఇరవై అయిదు సంవత్సరాలక్రితం యీ ఉత్సవాలను జాతీయస్థాయిలో నడపాలని ప్రయత్నించిన కె ఎమ్ మున్షీ మనం విస్మరించిన ఒక మహత్తరసత్యం గుర్తుచేశారు. మానవజాతికి చెట్లు పెంచడంకూడా చాలా అవసరమనేదే అది.

అనాదిగా అడవులు మనుష్యజాతికి జీవశక్తిని ప్రసాదిస్తాయని శతాబ్దాలక్రిందట బుద్ధుడు అన్నాడు. గొడ్డలితో తనను నరకవచ్చిన మనుషులకు నీడను ఇస్తాయి చెట్లు అని ఒక ఉదాత్తభావాన్ని ఆయన అన్నారు. నాటినుండి నేటివరకు ఎందరో మహానుభావులు వనమహోత్సవాల ప్రాధాన్యం తెలియచేస్తూనేవచ్చారు.

ద్వాపరయుగంలో దేవతాపూజకు బదులుగా గోవర్ధనగిరి పూజను చేయమని యాదవులను ప్రేరేపించిన శ్రీకృష్ణుడు అన్యాపదేశంగా వనమహోత్సవ సందేశమే ఇచ్చాడు. వనం నరికిన ప్రతిచెట్టుకు బదులు రెండుచెట్లు నాటాలి అన్నాడు



శాసనమండలికి ఎన్నికైన ఆనం సంజీవరెడ్డి, గునుపాటి రామచంద్రారెడ్డిగార్ల గౌరవార్థం 21 తేది నెల్లూరు అతిథేయసంఘం హైదరాబాదు నైజాంక్లబ్బులో యిచ్చిన విందుకు వచ్చిన ముఖ్యమంత్రి వెంగళరావుతో వేమకూరు గోపాలకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు చేబ్రోలు హనుమయ్య, వై. మహానందరెడ్డి, ఇ. ఎం. రాజమణీదేవి, పి. రాజగోపాలనాయుడు; అన్నాండ్లవాలం సర్పంచ్ పులగం దశరథరామరెడ్డి, మంత్రి టి. అంజయ్య; వెనుకవరుసల్లో- గునుపాటి, స్పీకరు రేబాల దశరథరామరెడ్డి ఆనం సంజీవరెడ్డి, మంత్రి పిడతల రంగారెడ్డి, మంత్రి సాగి సూర్యనారాయణరాజు, తేగా రామగోపాలరెడ్డి, మంత్రి దనమోలు వెంకటరావు, మంత్రి పి. నరసారెడ్డి, ఎం. పి.-ఎల్. జనార్ధనరెడ్డి తదితరులు.

## మా హైదరాబాదు విలేఖరి

భారత ప్రథమప్రధాని నెహ్రూ.

అయినా ప్రతిఉత్తమకార్యాన్ని పరిహసించే స్వభావంగల వారుకొందరుంటారు గాంధీజీ ఉప్పుసత్యాగ్రహం చేస్తానంటే యీ ఉప్పు సత్యాగ్రహం, పప్పు సత్యాగ్రహాలతో స్వరాజ్యం వస్తుందా అని యీసడించిన వాళ్ళున్నారు. అట్లాగే వనమహోత్సవాలను వామనమహోత్సవాలని ఈసడించినవాళ్ళూ వున్నారు తితువుపిట్టలు ఎప్పుడూ ఉంటాయి.

మున్షీ ప్రారంభించిన వనమహోత్సవాలు జాతిదృష్టిని ఆకర్షించాయి. కాని ఆ కృషి బాసిదపోసిన పన్నీరు కావడానికి కారణం ఆ కార్యక్రమం ప్రభుత్వాధికారుల వరకే పరిమితం కావడం. దానితోపాటు భూదాహం అడవులను నిర్దాక్షిణ్యంగా నరకడానికి కారణమయింది మున్షీతోపాటు వనమహోత్సవాలు మరుగునపడి లాంఛనాలు అయాయి.

ప్రధాని ఇందిర నూతన ఆర్థిక ప్రణాళికకు అనుబంధంగా సంజయ్‌గాంధీ ప్రతిపాదించిన చతుస్సూత్ర ప్రణాళికలో వనమహోత్సవం ప్రధానమయింది. మిగతా సూత్రాల ఆచరణ, ఫలితాలు చాలాకాలం వరకు తెలియవు. సత్ఫలితాలు ఇచ్చేది చెట్లు నాటడం. రెండు సంవత్సరాలలో ఫలితాలు తెలుస్తాయి.

ఇదివరకు జరిగిన వనమహోత్సవాల విజయం ఖర్చుపెట్టిన రబ్బుమీద లెక్క కట్టేవారు—ప్రణాళికా విజయాలు, కటుంబ

—కొరవ 6 వ పేజీలో

## Jawahar Bharati - Kavali

**Nellore District**

I. Instruction is offered in the following restructured courses in the B. Sc. Three Year Degree Course:-

1. Mathematics, Physics & Electronics,
2. Mathematics, Physics & Applied Physics (Machine Shop Practice),
3. Botany, Chemistry & Horticulture.
4. Zoology, Chemistry & Dairy Science,

These are Job-oriented courses and the students who pass these courses are eligible to do their Post-Graduate Studies.

Candidates who passed Intermediate with Science subjects and who wish to join the above courses may apply to the Principal for the supply of application and prospectus.

Applications should reach the office before 7—8—1976.

II. A few seats are available in the following groups in the First Year B. Sc. Degree Class, Students, who wish to join may please apply to the Principal.

1. Zoology-Physics-Chemistry.
2. Botany-Zoology-Chemistry.
3. Mathematics-Physics-Chemistry.

Kavali
28th July, 1976:

CORRESPONDENT.

## తప్పక చూడండి!

నెల్లూరు రంగమహల్, గూడూరు సరస్వతిలో

31—7—76 నుండి ప్రారంభం

చేతనా ప్రొడక్షన్స్

**నాడు - నేడు**

నెల్లూరు విజయలక్ష్మిలో

50 వ రోజు

**మనవూరి కథ** (కలర్)

నెల్లూరు శ్రీరాం (AC) లో

5 వ వారం

**బంగారు పతకం** (కలర్)

త్వరలో

**కొల్లేటి కాపురం** (కలర్)

**నెల్లూరు ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్**

సుబేదారుపేట (ఫోన్ 1159) నెల్లూరు

3.8.76 నుండి విజయవంతముగా ప్రదర్శింపబడుచున్న మా చిత్రాలు

(1) నెల్లూరు- విజయలక్ష్మి టాకీసులో నవరాత్రి, (2) దాగల్లు- వెంకటేశ్వరా టూరింగ్ టాకీస్ నవరాత్రి, (3) బోగోలు- షాహిద్ మహల్- తల్లి కూతుళ్ళు, (4) బుచ్చిరెడ్డిపేట- వెంకటేశ్వర టూరింగ్ టాకీస్- ప్రేమ, (5) బ్రాహ్మణక్రాక- తిరుమలేశ టూరింగ్ టాకీస్- రత్నమాల, (6) గుడిపాడు-సుబ్రహ్మణ్య టూరింగ్ టాకీస్- తల్లిదండ్రులు,, (7) గద్దూరు- నవరంగ్ మహల్- తల్లి కూతుళ్ళు, (8) వాలిళ్ళ- విజయా టూరింగ్ టాకీస్- శ్రీకృష్ణ లీలలు, (9) నాయుడుపేట- వెంకటేశ్వర టాకీస్- పల్లెటూరిపిల్ల.

# అంగారకయాత్ర-

## అంతర్జాతీయంగా పరస్పర అవగాహనకుపకరించే ప్రయోగం!

ఒక దేశంలో కమ్యూనిస్టులు – ఇతరులు పరస్పర విశ్వాసంతో మెలగడం ఇంకా సాధ్యంగాకున్నా, అంతర్జాతీయంగా అంతరిక్ష పరిశోధన చేసే ప్రాజెక్టులలోనూ, భూమండలంలో వరొక ప్రపంచయుద్ధం రాకుండా బలాబలాలను సమంగా వుంచుకునే పథకాల్లోనూ కలయిక ఏర్పడుతున్నది. అది అత్యావసరం గనక, గత్యంతరం సర్వనాశన (స్వ-నాశనంతో సహా) గనక, అది సంభవమైనది.

అంతరిక్షపు ఉమ్మడి గాథ లోగడ విన్నాం. వేర్వేరుగా కూడా వారు అద్భుతమైన కార్యసాధన చేస్తున్నారు. ఈ వివరాలను ఒకరొకరు తెలుపుకుంటారు.

అట్టి సాధనలలో అంగారక యాత్ర ఒకటి. ఈ గ్రహంపై దిగి, అక్కడ జీవ సంచారం వుందా అని తెలుసుకోవాలని అమెరికా చేసిన యత్నం ఫలిస్తుందో, ఫలించదో అని సైంటిస్టులు మొదట సంకోచం వెలిబుచ్చినారు. కడకు వారు కృతకృత్యులైనారు. సందేహాలకు లేవ్వరు లేకుండా, భూమిమీదగల సైంటిస్టుల సంకేతానుసారం ఒక సాధనం అంగారక గ్రహంపై కాలు మోపింది. ఫోటోలు తీసింది. మట్టి నమూనాలు కొన్ని తీసింది. ఇంకా కొన్ని తీయబోతుంటే, అవరోధం కలిగింది. భూకంపములవంటివి అక్కడ వస్తాయనే విషయం తెలుసుకునే యత్నం వున్నదిగాని అది సాగుతుందో, సాగదో?

అసలీ జీవాలు ఇతర గ్రహాలపైన వున్నవా అనే ప్రశ్నకు ఒకే సమాధానం. మన నేలమీద జీవిస్తున్నాము. జలచరములు జీవించడంలేదా? ఐతే మానవులు జలవాసం చేయడంలేదు. కొన్ని ప్రక్రియల ద్వారా, సాధనాల ద్వారా, వారు నీటిక్రింద కొంతకాలంవరకు వుండగలుగుతున్నారు. కాని, ఆ వుండడం ఒక మీనంవలె సహజంగా వుండడంగాదు.

**చుండి జగన్నాథం**

అట్లే, ఇతర గ్రహాలలో ఆ శీతోష్ణస్థితులను భరించగల జీవములుండవచ్చు. ఆ జీవాలలో మానవులు కూడా వుండవచ్చు. ఇవన్నీ తెలుసుకుంటే మన విశ్వాన్నిగూర్చి మరింత స్పష్టంగా మనకు జ్ఞానం కలుగుతుంది.

. . .

ఇటలీ ఏమవుతుంది? నల గుర్తితోబాటు కమ్యూనిస్టులు పవర్‌లోకివస్తే, ఇప్పుడు వారు ప్రకటించినట్లుగా స్వతంత్ర దృక్పథాన్ని కలిగివుంటూ, అనేక పక్షాలతో కూడిన ప్రజాస్వామిక వ్యవస్థను రక్షించడానికి తయారైవుంటే, లోగడ మేమన్నట్లు ఒక నూత్న రాజకీయయుగం ఆరంభమవుతుంది. కాని, సాధారణంగా ఎర్రటివారు దేశదేశాలలో ప్రదర్శించిన పోకడలను బట్టి, టిటోవలె, కాసెస్కూవలె, కాస్ట్రోవలె, వియత్నాం పాలకులవలె, చైనావలె, ఆల్బేనియా ఉత్తరకొరియావారివలె (టిటో = యుగొస్లావియా నాయకుడు, స్టాలిన్ హయాంలోనే ధ్వజమెత్తి, నేడు స్వతంత్రంగా, రష్యాకు చేరువగా వున్నాడు. కాసెస్కూ = ఇజ్రాయిల్‌తో దౌత్యసంబంధాలను దక్కగా సాగించుకుంటూవున్న ఎర్రటిసీమకు (రుమేనియా) నాయకుడు) ఎందరు ఎర్రటివారుండగలరు అనే సంశయం కలిగింది. ఇంతేగాక, పైని చెప్పిన స్వతంత్రులంతా ఎర్రటి పద్ధతినే అవలంబించినవారు. అనేక పక్షాల ప్రజాస్వామ్యాన్ని ఎవరు అవలంబించలేదు. అందువలన, ఏరుదాటి ఇటలీలోని ఎర్రటివారు తెప్ప తగలేస్తారేమోనని ఒక ధర్మసందేహంకూడా కలిగింది.

ఇటీవల అమెరికా అండాన ఒకసీమలో కలుసుకున్న జర్మనీ, బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికా రాజ్యాల ముఖ్యులు 'ఇటలీ ప్రభుత్వంలోకి ఎర్రటివారువస్తే, మనం ఆ సీమకు సాయపడరాదు' అని ఒప్పందం చేసుకున్నారని ఒకవార్త పొక్కింది. అది

–కొరవ 8వ పేజీలో

# మాటకచేరి

## ★ శ్రీశ్రీ సంకలనంలోచేరని చిరువ్యాసం
## ★ 'త్యాగయ్య'ను పాడండి-కాపాడండి!

శ్రీశ్రీ షష్టిపూర్తి నాటి కొండగుర్తుగా పెట్టుకొని, అనుపాటివి అక్షర సంపద నంతటిని వెతికిసి రాశిపోసి, నాలుగు సంపుటాలుగా విభజించి ప్రచురించింది– 1970 లో 'శ్రీశ్రీ షష్టిపూర్తి సన్మాన సంఘం'. ఆ సాహిత్య సంకలనంలో చేరే అదృష్టానికి నోచుకోని చిరువ్యాసం ఒకటి కొన్నాళ్ళక్రితం ఈకాలమిస్టు కంటబడింది.

శ్రీ శ్రీ సాహిత్య సంకలన బాధ్యత దక్షతతో నిర్వహించిన సంపాదకుడు శ్రీ కె. వి. రమణారెడ్డి మూడవ సంపుటానికి ముందుమాట–'రుణవిమోచనం'–లో ఒక మాటన్నారు: 'శ్రీ శ్రీ రచనలు సేకరించడానికి ఆదిశేషుడికుండే ఓర్పుండాలి'. ఈ కాలమిస్టుకు అంతటి ఓర్పేకాదు, నేర్పు కూడాలేదు కానీ కేవలం యాదృచ్ఛికంగానే ఈ వ్యాస సేకరణ జరిగింది. మరొకమాటన్నారు రమణారెడ్డి – '1946 లో 'వారం వారం'కు ముందుమాటలో శ్రీ శ్రీ రాసిన దాన్నిబట్టి, తన రచనలు పరిశోధించడానికి సాహసించి ముందుకు వచ్చేవాళ్ళను ముప్పతిప్పలు పెట్టి మూడుచెరువుల నీళ్ళు తాగించడమే ఆయన సంకల్పమని తెలుస్తుంది' అది నిజంగా ఆయన సంకల్పం అయినా కాకపోయినా, ఎక్కడో 'జనతా' పత్రికలో ప్రచురితమైన 'మాటలో ఏముందా?' అనే వ్యాసానిక 1945 ఫిబ్రవరి 9 తేది 'జనతారైతు' సంచికలో పునర్ముద్రితం కావడంచూస్తే, శ్రీ శ్రీ సంకల్పం చిత్రంగా నెరవేరిందని చెప్పవచ్చు!

ఆ చిన్నవ్యాసం ఇది–

"మాటలో ఏముందా?–


ఏ చండశాసనుడికి లేని శక్తి భాషకి వుంది. సంఘానికి పోలీసులు ఎలాంటి వారో భాషకి వ్యాకరణం అలాంటిది. ఆస్తి వున్నవాళ్ళ నేరాలను పోలీసులు మాఫీ చేస్తారు. పండితుల దోషాలను ప్రాక్ప్రయోగాలంటుంది వ్యాకరణం. భాషలో

**గోపి**

కూడా రాజులూ, బానిసలూవున్నారు. ఈనాడు సంఘంలో రావలసిన విప్లవం ముందుగా భాషలో రావాలి. భాషను మార్చడానికి భావాలను మార్చాలి. జీవితపు పోకడలనే మార్చాలి. వాటిలో ఏదిముందు ఏది వెనుక అని నేనాలోచించను. భాషవల్ల సంఘంవల్ల భావం మారుతుందో, భాషవల్ల సంఘంవల్ల భావంవల్ల భాష మారుతుందో, సంఘంవల్ల భావంవల్ల భాషవల్ల సంఘం మారుతుందో అది అనవసరం. నాకు కావలసింది మార్పు.'

—ఇది 1945 ఫిబ్రవరి 9 తేది 'జనతా రైతు' సంచిక 8 పేజీలో ప్రచురింపబడిన వ్యాసం. 'శ్రీ శ్రీ తన రచనలను ఎన్ని పత్రికలకు పంపిపెట్టి ఆ పూట గడిపాడో

—కొరవ 7వ పేజీలో


5/6 H. P. 7/8 H. P.

తయారుచేయువారు :
పటేల్ మాన్యుఫాక్చరర్స్, రాజకోట్

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
బాట్లిబాయ్ అండ్ కంపెని, ప్రై. లి.
మద్రాసు - 600001.

ఫీల్డు మార్షల్

ఆయిలు యింజన్లు

భూమితనఖా బ్యాంకులో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (యస్. యఫ్. డి. ఏ.) సహాయంతో యింజను తీసుకొను రైతులకు — ట్రాన్స్‌పోర్టు, ఫిట్టింగు బాధ్యతలు మేమే తీసుకొంటున్నాము.

కాబట్టి మాతో సంప్రదించగలరని ఆశిస్తున్నాము.

——నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్స్——

జనతా ఇంజినీరింగు కంపెని
ఫోన్ - 877
(కెనరా బ్యాంకు ఎదురుగా)
15/201, బృందావనం – నెల్లూరు-524001

# అనుబంధము

| వరుస నెం. (1) | ఉద్యోగము పేరు (2) | జీతము స్కేలు (3) | 1-7-76 తేదీన వయః పరిమితి (వయస్సు) (4) | విద్యా తదితర అర్హతలు (5) | ప్రస్తుతమున్న ఇక రాబోవు ఖాళీల సంఖ్య (6) | జిల్లాపరిషత్ మరియు పంచాయతీ సమితులలో ప్రస్తుతము తాత్కాలికంగా పనిచేయుచున్న ఉద్యోగుల సంఖ్య (7) |
|---|---|---|---|---|---|---|
| 1) | బి. ఇడి. అసిస్టెంటు టీచర్లు సైన్సు. | 320-14-460-15-580 | 18 సంవత్సరములు పైబడి 55 సంవత్సరములకు లోబడి వుండవలయును. | బి. యస్‌సి, బి. ఇడి. | 9 | 12 |
| 2) | బి. ఇడి. అసిస్టెంటు టీచర్లు (లెక్కల) | డిటో | డిటో | బి. ఎ. (లెక్కలు బి. ఇడి. లేక బి ఎస్‌సి.) లెక్కలు బి. ఇడి. | 7 | 16 |
| 3) | బి. ఇడి. అసిస్టెంటు టీచర్లు (సోషల్ స్టడీస్) | డిటో | డిటో | బి. ఎ. (ఆర్ట్సు) బి. ఇడి. | 2 | 8 |
| 4) | సెకండరీగ్రేడు ఉపాధ్యాయులు. | 250-10-430 | డిటో | యస్. యస్. ఎల్. సి. మరియు సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ | 24 | 450 |
| 5) | తెలుగు పండితులు గ్రేడు-2 | 290-11-400-15-520 | డిటో | ఎస్.ఎస్.ఎల్.సి. లేక హెచ్.ఎస్.సి. మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయ భాషాప్రవీణ లేక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ తెలుగువిద్వాన్ లేక ఉస్మానియా విశ్వవిద్యాలయ బి.ఓ.యల్ లేక తెలుగు ఆప్షనల్ సబ్జక్టుగాకలిగిన బి ఎ మరియు పండిట్ ట్రైనింగ్ లేక బి ఇడి. లేక బి. టి. లేక సెకండరీగ్రేడు ట్రైనింగ్ లేక హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు ట్రైనింగ్. | 7 | 171 |
| 6) | హిందీ పండితులు గ్రేడు-2 | డిటో | డిటో | ఎస్ ఎస్ ఎల్ సి లేక హెచ్ యస్ సి మరియు దక్షిణభారత హిందీ ప్రచార సభ, మద్రాసు వారి రాష్ట్రభాషా విశారద లేక సాహిత్య సమ్మేళన అలహాబాద్ వారి సాహిత్యరత్న లేక విద్యాపీఠ దేవగల్ వారి సాహిత్యభూషన్ లేక హిందీ ప్రచారక సభ, హైదరాబాద్‌వారి భూషన్ లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే గుర్తింపబడిన ఇతర అర్హతలు లేక హిందీ ఆప్షనల్ సబ్జక్టుగా కలిగిన బి ఎ మరియు దక్షిణభారత హిందీ ప్రచారసభ, మద్రాసువారి ప్రచారక్ (ట్రైనింగ్) లేక హిందీ ప్రచారసభ హైదరాబాదువారి హిందీ శిక్షణ లేక ప్రభుత్వ పరీక్షల కమీషనర్, హైదరాబాద్‌వారు ఇచ్చిన హిందీ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికేట్ లేక బి ఇడి. లేక సెకండరీ గ్రేడు ట్రైనింగ్ లేక హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ ట్రైనింగ్ | 1 | 67 |
| 7) | సంస్కృత పండితులు గ్రేడు-2 | డిటో | డిటో | ఎస్ ఎస్ ఎల్ సి లేక హెచ్ ఎస్ సి మరియు ఆంధ్రప్రదేశ్‌లోని ఏ విశ్వ విద్యాలయమునందైనను, సంస్కృత ఓరియంటల్ టైటిల్ పరీక్ష లేక ఏ విశ్వవిద్యాలయమునందైనను సంస్కృత పట్టపరీక్ష (గ్రాడ్యుయేట్ డిగ్రి) మరియు పండిట్ ట్రైనింగ్ లేక బి ఇడి లేక బి టి లేక సెకండరీ గ్రేడు ట్రైనింగ్ లేక హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు ట్రైనింగ్ | — | 5 |
| 8) | ఉర్దూ పండితులు గ్రేడు-2 | 290-11-400-15-520 | డిటో | ఎస్ ఎస్ ఎల్ సి లేక హెచ్ ఎస్ సి మరియు ఆంధ్రప్రదేశ్ ఏ విశ్వవిద్యాలయము యొక్కయు లేక గుర్తింపబడిన ఏ ఇతర విశ్వవిద్యాలయము యొక్క ఉర్దూ పట్టపరీక్ష 'గ్రాడ్యుయేట్ డిగ్రీ' లేక గుర్తింపబడిన విశ్వ విద్యాలయచే ఇవ్వబడిన ఉర్దూ ఓరియంటల్ టైటిల్ పరీక్ష సర్టిఫికేటు. | — | 3 |
| 9) | డ్రాయింగ్ ఉపాధ్యాయులు | 250-10-430 | డిటో | ఎస్ ఎస్ ఎల్ సి లేక హెచ్ ఎస్ సి లేక పూర్తిచేసిన ఎస్ ఎస్ ఎల్ సి మరియు డ్రాయింగ్ హయ్యర్‌గ్రేడు టెక్నికల్ పరీక్ష లేక గవర్నమెంటు ఫైన్ ఆర్ట్సు కాలేజి హైదరాబాదు వారి ఆర్ట్సులో ఇంటర్‌మీడియట్ పరీక్ష లేక సైదాపేట మద్రాసు ఎడ్యుకేషనల్ హ్యాండ్ వర్క్సు మరియు డ్రాయింగ్ టీచర్సు కాలేజి సర్టిఫికేటు, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు డ్రాయింగ్ పరీక్ష లేక గవర్నమెంటు టెక్నికల్ హయ్యర్ గ్రేడు డ్రాయింగ్ పరీక్ష మరియు లోయర్ లేక హయ్యర్ టెక్నికల్ టీచర్సు సర్టిఫికేటు (టి టి సి) | 4 | 28 |
| 10) | ఫిజికల్ ఎడ్యుకేషనల్ ఉపాధ్యాయులు- గ్రేడు-1 లేక గ్రేడు-2 (పురుషులు స్త్రీలు) | గ్రేడు-1 290-11-400-15-520<br>గ్రేడు-2 250-10-430 | డిటో | **గ్రేడు : 1**<br>1) గుర్తింపబడిన విశ్వవిద్యాలయ ఇంటర్‌మీడియట్ పరీక్ష లేక-<br>2) గుర్తింపబడిన విశ్వవిద్యాలయ ప్రీ యూనివర్సిటీ కోర్సు పరీక్ష లేక-<br>3) హయ్యర్ సెకండరీ మరియు మల్టి పర్పస్ పాఠశాల 12వ క్లాస్ పరీక్ష లేక-<br>4) సెకండరీ గ్రేడు లేక సీనియర్ బేసిక్ గ్రేడ్ టీచర్సు ట్రైనింగ్ సర్టిఫికేటు మరియు<br>5) ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వము వారి హయ్యర్‌గ్రేడు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్సు సర్టిఫికేటు లేక-<br>6) మద్రాసు (సంయుక్త) స్టేటు గవర్నమెంటువారు మాజీ సైనికులకు తగ్గింపు కోర్సులో శిక్షణ పొందినట్టి వారికిచ్చిన హయ్యర్‌గ్రేడు ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్సు సర్టిఫికేటు లేక-<br>7) మద్రాసు (సంయుక్త) రాష్ట్రము 1938వ సంవత్సరమునకు ముందు ఫిజికల్ ట్రైనింగ్‌లో టీచర్సు సర్టిఫికేటు (పురుషులకు) లేక<br>8) 1938లో పొందినట్టి ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్సు సర్టిఫికేటు లోయర్‌గ్రేడు లేక-<br>9) 1927కు ముందు మద్రాసు (సంయుక్త) రాష్ట్ర ఇచ్చిన జిమ్నాస్టిక్ టీచర్సు సర్టిఫికేటు లేక-<br>10) ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మద్రాసు గవర్నమెంటు డిప్లొమా (స్త్రీలు)<br>**గ్రేడు : 2**<br>1) పూర్తిచేసిన ఎస్ ఎస్ ఎల్ సి లేక హెచ్ ఎల్ సి (హైదరాబాద్) మరియు<br>2) ఆంధ్రప్రదేశ్ మద్రాసు గవర్నమెంటు వారి లోయర్ గ్రేడు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్సు సర్టిఫికేటు లేక | | |

కొరవ 12-వ పేజీలో చూడండి

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| | | | | 3) మద్రాసు (సంయుక్త) స్టేటు గవర్నమెంటువారి మాజీ సైనికులకు, తగిన కోర్సులు శిక్షణ పొందిన వారికి ఇచ్చిన లోయర్ గ్రేడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికేటు లేక<br>4) పై రెండు మూడు అంశములలో తెలుపబడిన అర్హతలకు సమానమైన ఏ ఇతర అర్హతలును<br>(గ్రేడ్ 1 అభ్యర్థులు లభ్యముకానియెడల-గ్రేడ్ 2 అభ్యర్థులు నియమించబడుదురు) | 2 | 12 |
| 11) | వీవింగ్ టీచర్లు | 290-11-400<br>15-520 | డిటో | గవర్నమెంటు ట్రైనింగ్ కాలేజి (నెల్లూరులో) వీవింగ్‌నందు శిక్షణపొంది ప్యాసైన సర్టిఫికేటు లేక గవర్నమెంటు టెక్నికల్ పరీక్షయందు హయ్యర్ గ్రేడు వీవింగ్ లేక విద్యాశాఖా డైరెక్టరువారిచే గుర్తింపబడిన పై అర్హతలకు సమానమైన ఏ ఇతర సర్టిఫికేటు మరియు టెక్నికల్ టీచర్సు సర్టిఫికేటు లోయర్‌గ్రేడు మరియు ఎస్ ఎస్ ఎల్ సి లేక హెచ్ ఎస్ సి లేక పూర్తిచేసిన ఎస్ ఎస్ ఎల్ సి | 3 | 8 |
| 12) | మాన్యువల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్లు (కొయ్యపని) | డిటో | డిటో | ఎస్ ఎస్ ఎల్ సి లేక హెచ్ యస్ సి మరియు గవర్నమెంటు ట్రైనింగ్ కాలేజి (నెల్లూరు) యందు కొయ్యపనిలో శిక్షణ సర్టిఫికేటు లేక సెకండరీ గ్రేడులో కొయ్యపనియందు మాన్యువల్ ట్రైనింగ్ క్రొత్త లేక పాతస్కీము ప్రకారము ఫస్టు లేక సెకండ్‌క్లాస్ సర్టిఫికేటు లేక మద్రాసు-సైదాపేట టీచర్సు కాలేజిలో ఒక్క సంవత్సరము కొయ్యపనియందు శిక్షణ కోర్సు మరియు సెకండరీ గ్రేడు లేక మద్రాసు-సైదాపేటలోని టీచర్సు కాలేజిలో రెండు సంవత్సరములు కొయ్యపని శిక్షణకోర్సు | — | 1 |
| 13) | మ్యూజిక్ టీచర్లు సంగీతము (స్త్రీలు) | 250-10-430 | డిటో | 1) యస్ యస్ ఎల్ సి లేక హెచ్ ఎస్ సి లేక పూర్తిచేసిన ఎస్ ఎస్ ఎల్ సి.<br>2, గవర్నమెంటు టెక్నికల్ ఇండియా మ్యూజిక్ హయ్యర్‌గ్రేడు పరీక్షయందు సర్టిఫికేటు లేక విద్యాశాఖా డైరెక్టరు వారిచే గుర్తింపబడిన ఏ ఇతర సర్టిఫికేటు మరియు-<br>3) టెక్నికల్ టీచర్సు సర్టిఫికేటు (టి టి సి)<br>4) ఇండియన్ మ్యూజిక్‌లో డిప్లొమాగాని, ఆంధ్రప్రదేశ్ లేక ఏ యితర రాష్ట్రములోగాని గుర్తింపబడిన యూనివర్సిటీలో ఇండియన్ మ్యూజిక్ మూడవపార్టు క్రింద సబ్జక్టుగా కలిగిన బి ఎ డిగ్రీ పొందినవారికి రెండవ అంశములో చూపబడిన వారికంటే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడును. | 2 | — |
| 14) | కుట్టుపని ఉపాధ్యాయులు (స్త్రీలు) | డిటో | డిటో | ఎస్ ఎస్ ఎల్ సి లేక హెచ్ ఎల్ సి లేక పూర్తిచేసిన ఎస్ ఎస్ ఎల్ సి మరియు గవర్నమెంటు టెక్నికల్ పరీక్షస్కీము క్రిందనీడిల్‌వర్కులోను, డ్రెస్ మేకింగ్‌లోను గ్రూప్ సర్టిఫికేట్ లేక దీనికి సమానమైన విద్యాశాఖా డైరెక్టరు వారిచే గుర్తింపబడిన ఏ ఇతర సర్టిఫికేటు మరియు నీడిల్ వర్కులోను, మరియు డ్రెస్ మేకింగ్‌లోను లోయర్ గ్రేడు టెక్నికల్ టీచర్సు సర్టిఫికేటు. | 2 | 6 |
| | | | | **పంచాయతీ సమితులలోని ఖాళీలు** | | |
| 15) | హయ్యర్ గ్రేడు తెలుగు టీచర్లు | 180-9-270<br>10-350 | డిటో | 8 వ స్టాండర్డు మరియు హయ్యర్‌గ్రేడు ట్రైనింగ్. | 45 | 44 |
| 16) | హయ్యరు గ్రేడు ఉర్దూ టీచర్లు | 180-9-270<br>10-350 | డిటో | 8 వ స్టాండర్డు ఉర్దు మరియు హయ్యర్ గ్రేడు ట్రైనింగ్. | 4 | — |
| | **ఈ క్రింద తెలిపిన 'హాఫ్ మిలియన్ పథకము' క్రింద ఎన్నికయిన పంచాయతీ సమితులలోని అప్పర్ ప్రైమరి పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులుగూడ సెలక్షన్ కమిటీ ఇంటర్వ్యూకు హాజరై సెలక్టు కావలయును.** | | | | | |
| 17-ఎ) | బి. ఇడి అసిస్టెంటు టీచర్లు | | | | — | 33 |
| 17-బి) | సెకండరీ గ్రేడు అసిస్టెంటు టీచర్లు | | | | — | 5 |
| 18) | రికార్డు అసిస్టెంట్లు | 150-9-270<br>10-350 | 18 సంవత్సరములకు పైబడి 28 సంవత్సరములకు లోబడి వుండవలయును. | రికగ్నయిజ్డ్ అయిన లేదా ప్రభుత్వముచే శాంక్షన్ చేసి ప్రారంభించబడిన లేదా ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ రూల్సుక్రింద ఇవ్వబడిన రికగ్నిషన్‌గల సెకండరీ స్కూలునందు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై వుండవలెను | 5 | 10 |
| 19) | లోయర్ డివిజన్ క్లర్కులు | 250-10-430 | 16 సంవత్సరములకు పైబడి 30 సంవత్సరములకు లోబడి వుండవలయును | ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీయొక్క మెట్రిక్యులేషన్ పరీక్ష లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు అధారిటీక్రింద పూర్తిచేయబడిన సెకండరీస్కూలు లీవింగ్ సర్టిఫికేటు లేదా దానికి సమానార్హత (హయ్యర్ కోర్సు)నకు అర్హత కలిగినట్లు ప్రకటింపబడిన కోర్సు, లేదా ఏదైనా ఇతర గుర్తింపబడిన యూనివర్సిటీచే నిర్వహించబడిన సమాన పరీక్ష. | 5 | 4 |
| 20) | టైపిస్టులు | 250-10-430 మరియు మామూలు అలవెన్సులు ఇవ్వబడును | డిటో | ఎ. పైన పేర్కొన్న వరుస నెంబరు 19 కి ఎదురుగా 5వ కాలములో పేర్కొన్న జనరల్ విద్యార్హతలు.<br>బి. టైపు రైటింగులో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో హయ్యర్ గ్రేడు ఉత్తీర్ణులైనగాని, లేదా దానికి సమానమైన విద్యార్హతలు. | 1 | 1 |
| 21) | సీడ్ స్టోర్సు గుమాస్తాలు | డిటో | డిటో | 1) పైన పేర్కొన్న వరుసనెంబరు 19 కి ఎదురుగా 5 వ కాలములో పేర్కొన్న జనరల్ విద్యార్హతలు.<br>2) రు. 200 లు నగదు సెక్యూరిటీ కట్టవలయును మరియు ఇద్దరిచే ఒక్కొక్కరి దగ్గర రు: 700-00లు పర్సనల్ సెక్యూరిటీ బాండ్ ఇవ్వవలయును | 1 | 1 |
| 22) | స్టెనోగ్రాఫర్ | డిటో | డిటో | 1) పైన పేర్కొన్న వరుస నెంబరులో 19కి ఎదురుగా 5వ కాలంలో పేర్కొన్న జనరల్ విద్యార్హతలు<br>2) టైప్‌రైటింగ్ హయ్యర్ ప్యాస్ మరియు షార్టు హ్యాండ్ హయ్యర్ ప్యాస్ అయి ఉండవలయును | 1 | — |
| 23) | లైబ్రేరియన్ | 140-280<br>(ఓల్డు స్కేలు) | డిటో | డిగ్రీ అర్హతతో లైబ్రరీ సైన్సునందు డిప్లొమా పొంది ఉండవలయును | — | 1 |

కొరవ 7-వ పేజీలో చూడండి

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press. 170. Thipparajuvari Street, Nellore (A. P.)